హైదరాబాద్ వార్త



# భారీగా వాడేస్తున్నారు

**సూర్యుని ధాటికి విలవిల్లాడుతున్న నగరవాసులు**

**రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం**

**గృహాలు,ఆఫీసుల్లో గిర్రున తిరుగుతున్న మీటర్లు**

**ఇప్పటికే 65ఎంయూలు చేరిన విద్యుత్ వినియోగం**

**ఏప్రిల్ చివరి నాటికి 75ఎంయూలకు చేరే అవకాశం**



హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త: భానుడి భగభగలతో గ్రేటర్ జోన్‌లో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయిలో పెరుగుతుంది. గ్రేటర్ జోన్ పరిధిలో గత రెండువారాలుగా విద్యుత్ వినియోగం 60 నుంచి 65 మిలియన్ యూనిట్లు (ఎంయూ)లకు చేరుకుంటుంది. గత సంవత్సరం మేలో 60 ఎంయూలు నమోదైతే ఈసంవత్సరం మార్చిలోనే 65ఎంయూల వినియోగం నమోదైంది. గత నెలతో పోలిస్తే ఉష్ణోగ్రత్తలు రికార్డు స్థాయిలో నమోదవుతుండటంతో విద్యుత్ వినియోగం మరింత పెరుగుతందని తెలంగాణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ఎస్‌పీడీసీఎల్) అధికారులు తెలుపుతున్నారు. వినియోగం రికార్డు స్థాయిలో నమోదవుతున్న నేపథ్యంలో 220 సబ్ స్టేషన్‌ల పనితీరు,డిమాండ్,సప్లైలపై ప్రతి రోజూ ఉన్నతాధికారులు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అయితే ఏప్రిల్,మే నెలల్లో వాతావారణం ఉష్టోగ్రతలు ఇలానే ఉండవచ్చునని వాతవరణ అధికారులు తెలుపుతున్న నేపథ్యంలో ఈసవత్సరం 70 నుంచి 75ఎంయూల విద్యుత్ నమోదవుతుందని టిఎస్ఎస్పీడీసీఎల్ అధికారులు తెలుపుతున్నారు. విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ పడకుండా పలు ప్రాంతాల్లో మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు.

**గృహాలు కార్యాలయాల్లో పెరిగిన విద్యుత్ వాడకం..**

డిమాండ్ ఏస్థాయిలో పెరిగిన సబ్‌స్టేషన్లలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఏజీకాలనీలోని స్కాడా భవనం నుంచి ఆపరేషన్ అధికారులు నిరంతరం సర్కిళ్ల వారీగా నమోదవుతున్న విద్యుత్ వినియోగంపై దృష్టి కేంద్రీకరించారు. హైదరాబాద్ సెంట్రల్ సౌత్, సైబర్ సిటీ, సికిం్రదాబాద్, బంజారాహిల్స్, రంగారెడి ఈస్ట్, వెస్ట్,నార్త్ సర్కిళ్ల పరిధిలో విద్యుత్ వినియోగం క్రమంగా పెరుగుతుంది. గ్రేటర్ జోన్‌లో సాధారణంగా 50-55 ఎంయూలు నమోదవుతుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో గృహాలు ఆఫీసులు,ప్రైవేట్ కంపెనీల్లో ఏసీలు, కూలర్ల వినియోగం భారీగా పెరిగిందని అధికారులు చెబుతున్నారు. మధ్యాహ్నం ఒకటి నుంచి సాయంత్రం 5వరకు విద్యుత్ డిమాండ్ ఎక్కువగా నమోదవుతోందని ఆపరేషన్ అధికారులు పేర్కొంటున్నారు. నాలుగు రోజుల నుంచి మాధ్యాహ్నం వేళ్లలో 3000వేల మెగావాట్ల విద్యుత్ ఖర్చువుతుంది. ఉష్ణాగ్రత్తలు బట్టి వినియోగంలో మార్పు చోటుచేసుకుంటున్నాయి.

**ఏసీల వాడకం పెరగడం..** నగరం అసలే కాం క్రీట్ మయం..ఏటికేటికి నిర్మాణాలు పెరుగుతుండటంతో అభివృద్ధి పేరిట పచ్చధనం కనుమరుగవతుంది. ఈనేపథ్యంలో ఉష్ణోగ్రత్తల పెరుగుదల కన్పిస్తుది. చెట్ల సంఖ్య తగ్గడతో చల్లధనం కోసం కూలర్లు, ఏసీలు వాడితే తప్ప వేసవి వేడి నుంచి ఉపశమనం పొందే వాతావరణం లేదు. ఇవన్నీ కరెంట్ వాడకం పెరిగేందుకు కారణమే. వినియోగం దారులు పెరగడం, నగరం విస్తరించడం, ఏటా ఏసీలు వాడే వారి సంఖ్య వంటి కారణాలు విద్యుత్ డిమాండ్‌ను పెంచేస్తున్నాయి.

## వైభవంగా శ్రీరామనవమి శోభయాత్ర





గోషామహల్, మార్చి 30 ప్రభాత వార్త: శ్రీరామనవమి శోభయాత్ర ఊరేగింపు అడుగుడుగునా భారీ పోలీసు బలగాల మధ్య ఎలాంటి అవాంచీనయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసింది. గత ఎనిమిది రోజుల పాటు బస్తీ సంఘాలు, దేవాలయాల ఆద్వర్యంలో నెలకొల్పిన శ్రీరామ ప్రతిమలకు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించిన నిర్వాహకులు గురువారం తొమ్మిదవ రోజు సీతారామలక్ష్మణ, హనుమంతుడి ప్రతిమలను వాహనాలపై ఆలకరించుకుని జైశ్రీరామ్,జైశ్రీరామ్ అంటూ చిన్నారులు,పెద్ద జేజేకారాల మధ్య శోభయాత్రలో పాతనగరంతో పాటు గోషామహల్, నాంపల్లి,కార్వాన్ నియోజకవర్గాలలోని పలువాడలలో నుంచి యువకులు, కాషాయ జెండాలను పట్టుకుని ద్విచక్రవాహనాలపై వెళ్లి భాగ్యనగర్‌శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆద్వర్యంలో గురువారం సీతారాంబాగ్ నుంచి బయలుదేరిన శ్రీరామ్ శోభయాత్ర బోయిగూడ కమాన్,ప్రకాష్‌టాకీష్,మంగళ్‌హాట్,జాలిహన్ మాన్‌ల మీదుగా పురానాపూల్,జుమ్మెరాత్‌బజార్,బేగంబజార్ ఛత్రి,కోల్సా వాడి, భర్తన్‌బజార్, సిద్దింబర్‌బజార్,శంకర్‌షేర్,గౌలిగూడ, చమన్,పత్తర్‌మజీద్,పుత్లీభౌలి, కోఠి,ఆంధ్రబ్యాంకులమీదుగా సుల్తాన్ బజార్ హన్‌మాన్‌వ్యాయంశాల గ్రౌండ్స్‌కు చేరుకుంది.అక్కడ జరిగిన బహిరంగసభలోఈ శోభయాత్రకు కాశీసుమేరు పిఠాధిశ్వర్ యతి సామ్రాజ్ అనంత్ శ్రీవిభూషిత్ జగద్గురు శంకరాచార్యస్వామి,నరేంద్రనంద సర్వసతిజీ మహారాజ్,క్రాంతికారి శ్రీసంత్ భోమారామ్ జీ మహారాజ్(భా) భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ సమితి అధ్యక్షులు డాక్టర్ భగవంత్‌రావు,ప్రధాన కార్యదర్శి గోవింద్‌రాఠి,ప్రతినిధులు మాజీ కార్పొరేటర్ మెట్టు వైకుంఠం శ్రీరామ్‌వ్యాస్,నటరాజ్‌నామ్‌దారి,దీపక్‌లతోపాటు వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.ముందు జాగ్రత్త చర్యగా అడుగుడుగునా భారీ పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు. స్వయంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ శోభయాత్రను పర్యవేక్షించారు.వెస్ట్,సౌత్ డిసిపి,గోషామహల్,సుల్తాన్‌బజార్ ఎసిపిలు,సిఐలు,ఎస్ఐలు తమ సిబ్బందితో బందోబస్తును నిర్వహించారు.

**ఎమ్మెల్యే టి.రాజాసింగ్ శోభయాత్ర.. ఆస్తకితో ఎదురు చేసిన భక్తులు**

గోషామహల్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.రాజాసింగ్ ఆద్వర్యంలో ప్రతియేటా శ్రీరామ నవమి రోజు నిర్వహించే శ్రీరామసేనాశోభయాత్రను ముందు ఎన్నడు లేని విధంగా భక్తులు,ప్రజలు శోభయాత్రను బేగంబజార్ ఛత్రి వద్ద వందలాది మంది భక్తులు ఎంతో ఆస్తకిగా ఎదరు చూడడం కనిపించింది.శ్రీరామ్ శోభయాత్ర కలిసి అప్పర్ దూల్‌పేట ఆకాశపురి నుంచి బయలు దేరిన శోభయాత్రపురానాపూల్, జుమ్మెరాత్‌బజార్, దూల్‌పేట, చుడీబజార్, బేగంబజార్‌చత్రి,బేగంబజార్,భర్తన్ బజార్, సిద్దింబజార్,గౌలిగూడచమన్,రామమందిరం,పుత్లీబౌలిమీదుగా వాహనాలలో శ్రీరాముడు, హనుమంతుడిని ప్రతిమలను అందంగా అలకరించుకుని హన్‌మాన్ టేకిడికి బయలు దేరి వెళ్లారు.పలు ప్రాంతాల్లో వేసిన స్వాగత వేధికలనుంచి హిందు సంస్థలు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వాగతం పలికారు.బేగంబజార్‌చత్రి వద్ద ఏర్పాటు వేసిన వేధిక వద్ద ఎమ్మెల్యే టి.రాజాసింగ్‌లోథాను శాలువకప్పి ఘనంగా సన్మానించారు. అక్కడినుంచి కోల్సావాడి, భర్తన్‌బజార్, సిద్దింబర్‌బజార్‌లమీదుగా గౌలిగూడశంకర్‌షేర్‌హోటల్,గౌలిగూడచమన్,రామమందిరం,పుత్లీబౌలి,సుల్తాన్‌బజార్ లమీదుగా హన్‌మాన్‌టేకిడి స్కూల్ స్టేడియంలో నిర్వహించిన బహిరంగసభను నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున్నపాల్గొన్నారు.కాగా అంబర్ పేట్, పాతనగరం,చార్మినార్,చంద్రాయణగుట్ట,ఫీల్మ్‌నగర్ తదితర ప్రాంతాలనుంచి ఉత్సవ సమితి ప్రతినిధులు,భక్తులు శోభయాత్రలో పాల్గొన్నారు.

**బేగంబజార్‌ఛత్రి చౌరాస్తా వద్ద స్వాగత వేదిక**

శ్రీరామ నవమి సందర్భంగా పురానాపూల్ వైపునుంచి తరలివచ్చే శ్రీరాముని విగ్రహాలకు స్వాగతం పలికారు.జైశ్రీరాం,జైశ్రీరాం అంటూ నినాదాలతో ఈ ప్రాంతం పూర్తిగా దద్దరిల్లిపలికారు.రకరకాలైన భాజభంత్రీలతో యువకుల కేరింతలు,నృత్యాలు ఊరేగింపులో అట్టహాసంగా కనిపించాయి.అదే విధంగా ఛత్రినుంచి మొదలుకుని సిద్దింబర్‌బజార్ రహదారుల ఇరువైపుల్లా పలు స్వచ్ఛందసంస్థలు ప్రసాదాలు, మంచినీటి ప్యాకెట్లను భక్తులకు అందచేశారు.

**కిక్కిరిసిన ప్రధాన రహదారులు..** శ్రీరామనవమి శోభయాత్ర సందర్భంగా మధ్యాహ్నం అనంతరం చుడీబజార్,జుమ్మెరాత్ బజార్,బేగబజార్‌ఛత్రి,భర్తన్‌బజార్,సిద్దింబర్ బజార్ తదితర ప్రాంతాలు ప్రతిమలు,భక్తులతో కిక్కిరిసిపోయాయి.ఉదయం నుంచి అంతగా కనిపించని భక్తులు నాలుగు గంటల తరువాత పెద్ద ఎత్తున్న తరలిరావడంతో ఆయా ప్రాంతాలలో సందర్శకుల సందడి అధికంగా కనిపించింది.దీంతో శ్రీరామశోభయాత్ర తరలింపు నిదానంగా కొనసాగింది.పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఆద్వర్యంలో ఇన్‌స్పెక్టర్లుఎస్ఐలు,వ్యాలంటీర్లు,అదనపు పోలీసు బలగాలతో శోభయాత్ర త్వతరిగతిన తరలించేలా చర్యలు తీసుకున్నారు. ఈసందర్బంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తును నిర్వహించారు.

**ఆయా విభాగాల అధికారులు ఏర్పాట్లు..**

భక్తుల సౌకర్యార్ధం,పోలీసు,జిహెచ్‌ఎంసి, జలమండలి,విద్యుత్,వైద్య తదితర విభాగాలు ప్రత్యేకంగా శిభిరాలను ఏర్పాటు చేశాయి.

## వైభవంగా చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారి పల్లకి శోభా యాత్ర



చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మవారి పల్లకి శోభాయాత్ర

చార్మినార్,మార్చి 30 ప్రభాతవార్త : శ్రీ రామ నవమి వేడుకలు సందర్భంగా గురువారం సాయంత్రం పాతబస్తీలో చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మవారి శోభాయాత్ర అత్యంత వైభవంగా కొనసాగింది. మందిరం నుంచి ప్రారంభమైన అమ్మవారి శోభాయాత్ర పలు ప్రాంతాలు మీదుగా కొనసాగిన అనంతరం తిరిగి మందిరానికి చేరుకుంది.ఈ సందర్భంగా చార్మినార్ పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

**రాజేంద్రనగర్‌లో..**



శ్రీ రామ నవమి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి నాయకులు

**మైలార్‌దేవ్‌పల్లి..** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో గురువారం శ్రీ రామ నవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.భక్తులు సమీప ప్రాంతాలలో ఉన్న మందిరాలలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అత్తాపూర్ రామాలయం,శాస్త్రిపురం అయోధ్యనాథ్ టెంపుల్,లక్ష్మీగూడ శ్రీ మల్లన్న దేవాలయం, మైలార్‌దేవ్‌పల్లి గ్రామంతో పాటు డివిజన్ పరిధిలోని పలు మందిరాలను కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి శ్రీ సీతారాములకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు.ఈ కార్యక్రమంలో పలు దేవాలయాల కమిటి ప్రతినిధులు,బిజెపి పార్టీ నాయకులు సుధాకర్‌రెడ్డి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు అడికె జనార్ధన్,ఏన్ను శ్రీనివాస్‌రెడ్డి, బబ్లూ,శ్రీ కాంత్ రెడ్డి,సర్పంచ్ సిద్దులు,శేఖర్ యాదవ్,కిట్టు ముదిరాజ్,సాయి యాదవ్,కుమార్ యాదవ్, రాజీరెడ్డి,మనోహర్,కార్తీక్,అంజయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు కన్నుల పండువగా జరిగాయి.శ్రీ రామ నవమి వేడుకలు సందర్బంగా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

## రాష్ట్రంలో డిజిటల్ యూనివర్సిటీల ఏర్పాటుకు అవకాశం: ప్రొ.లింబాద్రి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి ప్రొఫెసర్లు

తార్నాక, మార్చి 30 ప్రభాతవార్త: భవిష్యత్‌లో రాష్ట్రంలోనూ డిజిటల్ యూనివర్సిటీల ఏర్పాటుకు అవకాశాలు ఉన్నాయని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి పేర్కొన్నారు. ఓ.యూ దూర విద్యా కేంద్ర ఆడిటోరియంలో న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేసే కన్సార్టియం ఫర్ ఎడ్యూకేషనల్ కమ్యూనికేషన్ సహకారంతో ఈఎంఆర్‌సీ ఆద్వర్యంలో ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ డిజిటల్ టెక్నాలజీస్ ఫర్ టీచింగ్ అండ్ లర్నింగ్ ఇన్ హైయ్యర్ ఎడ్యుకేషన్ ఏ మూక్స్ పర్‌స్పెక్టివ్) అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సు ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొ.లింబాద్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ వర్సిటీలల్లో మాస్టర్ డిగ్రీలు చేసే వారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. రాష్ట్రంలో మహిళలు 76 శాతం మంది పీజీ కోర్సుల్లో ప్రవేశం పొందడం ఉన్నత విద్యలో గొప్ప మార్పునకు సంకేతమన్నారు. ఉన్నత విద్యలో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య దృష్ట్యా రాష్ట్రంలోను డిజిటల్ యూనివర్సిటీ స్థాపన అవసరం అన్నారు. ఈఎంఆర్‌సీ డైరెక్టర్ ప్రొ.టి.మృణాళిని రెండు రోజుల సదస్సు వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొ. జగదీశ్వర్‌రావు,ప్రొ. ఎన్. రామచంద్రం,ప్రొ. విజ్జులత, ప్రొ.సీతారామరావు, ప్రొ.వెంకటరమణ పాల్గొన్నారు.

# నగరంలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

**భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు**



కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

హైదరాబాద్, మార్చి 30 ప్రభాతవార్త: నగరంలోని అన్ని ఆలయాలు శ్రీరామనవమి వేడుకల సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. సీతారాముల కళ్యాణోత్సవాలను తిలకించడానికి భక్తులు పోటెత్తారు. గత రెండు పర్యాయాల కరోనా సమయంలో ఆలయాలన్ని భక్తులు లేకుండానే ఏకాంతంగా ఉత్సవాలు జరిపిన విషయం తెలిసిందే.ఈ దఫా ఏ దేవాలయం చూసినా వందల సంఖ్యలో హాజరై స్వామివారి ఉత్సవాన్ని కనులారా వీక్షించి తన్మయత్వం చెందారు. నగరంలోని వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం, ఆర్టీసిక్రాస్‌రోడ్స్ శ్రీలక్ష్మీగణపతి దేవాలయం, చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, ఇందిరాపార్కు పహాడి హనుమాన్ దేవాలయం, కూకట్‌పల్లిలోని రామాలయం, శ్రీ సీతారామస్వామి దేవాలయం, యుసుఫ్‌గూడలోని కృష్ణానగర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం, సితారాంబాగ్‌లోని సీతారాంబాగ్ దేవాలయం, బిర్లామందిర్, బంజారాహిల్స్‌లోని జగన్నాథస్వామి దేవాలయం, దోమలగూడలోని యూనివర్సల్ టెంపుల్ ఆఫ్ శ్రీరామకృష్ణ, దేవీబాగ్‌లోని రామ్‌మందిర్, శంషాబాద్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం, రామ్‌బాగ్ శివాల యం దేవాలయం, రామంతాపూర్‌లోని శ్రీ రామాలయం, జూబీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, అశోక్‌నగర్‌లోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంతో పాటు వివిధ దేవాలయాలలో భక్తులు లేకుండానే జరి గాయి. దీంతో భక్తులు లేకపోవడంతో ఆయా ఆలయాలన్నీ వెలవెలబో యాయి. ఈ సందర్భంగా అన్ని ఆలయాల వద్ద వచ్చిన భక్తులందరికి తీర్థప్రసాదాలను అందించడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రీరామనవమికి ఎంతో శ్రేష్టమైన పానకాన్ని భక్తులకు అందించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా స్వామివారి కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి ఆలయాల నిర్వాహకులు చలువపందిళ్ళను ఏర్పాటు చేయగా మరికొన్ని ప్రాంతాలల్లో ఎండ వెడి నుంచి ఉపశమనం కలిగించేందుకు కూలర్లను ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆయా ప్రాంతాలకు చెందిన స్థానిక పోలీసులు భారీ భద్రతా చర్యలు చేపట్టారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

**తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ అల్లం నారాయణ**



సమావేశంలో మాట్లాడుతున్న అల్లం నారాయణ

మెహిదీపట్నం, మార్చి 30, ప్రభాతవార్త : జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ మీడియా అకాడమి కృషి చేస్తుదని ఆ సంస్థ చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. భవిష్యత్తులో డిజిటల్ రంగం రాబోతుందని చెప్పారు. మెహిదీపట్నంలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో జర్నలిజం డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్లం నారాయణ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. మీడియా అకాడమి జర్నలిస్టులకు ట్రైనింగ్‌తో పాటు వారి సంరక్షణ బాధ్యతలను చూస్తుందన్నారు. తెలుగులో ఉన్నటువంటి పత్రికలు మరేభాషలో లేవన్నారు. ప్రాంతీయ భాషలలో పత్రికలు రావడంతో విస్తారంగా వార్తలు ప్రచురితం అయి వాటికి ప్రాధాన్యతతో పాటు వాటిపై ప్రజలకు అవగాహన పెరిగిందన్నారు. ప్రజా సమస్యలను వెలికితీయడంలో పత్రికలు ముందుంటాయాన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటివరకు ప్రభుత్వం గుర్తించబడిన 40వేల మంది జర్నలిస్టులు ఉన్నారని తెలిపారు. తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.42 కోట్ల రూపాయాలను ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఆ నిధి ద్వార ఇప్పటివకు 5వేల మంది జర్నలిస్టుల కుటుంబాలకు పెన్షన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

**మధీనగూడ రామక్రిష్ణనగర్ దేవాలయంలో**

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



రామక్రిష్ణనగర్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేటర్ పూజితా జగదీశ్వర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

సైబరాబాద్ ప్రతినిధి, మార్చి 30 ప్రభాతవార్త : హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మధీనగూడ రామక్రిష్ణనగర్‌లో గల శ్రీ సీతారామాంజనేయ స్వామివారి దేవాలయంలో గురువారం శ్రీరామనవమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. శ్రీరామ నవమి వేడకలతో రామక్రిష్ణనగర్ శ్రీరా మనామస్మరణతో మారుమ్రోగింది. స్థానికంగా ఉన్న శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయంలో భక్తుల జయజయధ్వానాల మధ్య సీతా రాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేడకలకు హాఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజితా జగదీశ్వర్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై సీతారాములకు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేటర్ పూజితా జగదీశ్వర్‌గౌడ్‌ను సత్కరించారు. కన్నుల పండుగగా నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు వేలాదిగా పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. గురువారం సాయంత్రం రామక్రిష్ణనగర్ కాలనీ పురవీధుల్లో నిర్వహించిన సీతారాముల శోభాయాత్ర కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు డి.మోహన్ జి.వీరరాజు, తిమ్మారెడ్డి, జె.విజయ్‌కు మార్, వి.సత్యనారాయణ, రామక్రిష్ణ, క్రిష్ణారావు, పి.లావణ్య, ఎం.పద్మలతో పాటు కాలనీ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.



శోభయాత్ర ప్రారంభిస్తున్న ఉత్సవసమితి ప్రతినిధులు

## నేడు తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిభా పురస్కారాల ప్రదానం

నాంపల్లి, మార్చి 30 ప్రభాతవార్త : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయేటా వివిధరంగాల్లో విశేష కృషిచేసిన 12మంది ప్రముఖులను ఘనంగా సత్కరించి అందించే విశ్వవిద్యాలయ ప్రతిష్టాత్మక ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం ఈరోజు మార్చి 31 గురువారం మధ్యాహ్నం 2.30గంటల నుండి నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విస్తరణ సేవావిభాగం ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో నిర్వహించనున్నారు. 2020 సంవత్సరానికి గాను అందజేసే ఈ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు సభాధ్యక్షతన జరిగే ఉత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం కవిత, విమర్శ, చిత్రలేఖనం, శిల్పం, నృత్యం, సంగీతం, పత్రికారంగం, నాటక రంగం, జానపద కళారంగం, అవధానం, ఉత్తమ రచయిత్రి, నవల/ కథ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన ప్రముఖులను ప్రతిభా పుర స్కారంతోపాటు ప్రశంసాపత్రం, 20,116 రూపాయల నగదును అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించనున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్ తెలిపారు.

**టిటిడి శ్రీవారి ఆలయంలో కన్నుల పండువగా**

## శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం



శ్రీసీతారాముల కళ్యాణమహోత్సవంలో మంగళ్యదారణ గావిస్తున్న వేదపండితులు

సైఫాబాద్, మార్చి 30 ప్రభాతవార్త: లిబర్టి వద్దగల టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో గురువారం శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణలు, సన్నాయిమేళాల మధ్య జరిగిన శ్రీసీతారాముల కళ్యాణ వైభోగంలో వందలాది మంది భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొని తిలకించారు. కళ్యాణాన్ని పురస్కరించుకుని దేవాలయం ఎదుట సిబ్బంది పచ్చని పందిర వేశారు. రంగురంగుల ముగ్గులను వేశారు. ద్వారానికి పచ్చని మామిడి తోరణాలు కట్టారు. ఉదయం నుంచి శ్రీసీతారాముల భక్తి గీతాల ను ప్రసారం చేశారు. భద్రాచలంకు చెందిన భార్యభర్తలు దాతలు కిషోర్ గౌడ్, సుజాత ఈ సందర్భంగా శ్రీసీతారాములు, లక్ష్మణ, ఆంజేయస్వామి విగ్రహాలను అందజేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులతో దేవాల యం కిటకిలాడింది. భక్తి శ్రద్దలతో శ్రీసీతారాములను దర్శించుకున్నారు. కళ్యాణంకు సంబంధించిన శ్రీసీతారాముల అక్షింతలతో అశీస్సులు అందుకున్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు దేవాలయం సిబ్బంది తీర్థప్రసాదాలు వడపప్పు, పానకం, భోజన ప్రసాదం వితరణ జరిగింది. టిటిడి కళ్యాణ మండపంలో తిరుమల తిరుపతి నుంచి వచ్చిన నూతన తెలుగు సంవత్సరాది పంచాంగాల విక్రయిం కొనసాగుతున్నది. శనివారం నాడు లడ్డూ ప్రసాదాల విక్రయిం జరుగుతుంది. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎఇఒ జగన్‌మోహనాచారి తెలిపారు. శ్రీసీతారాముల కళ్యాణం ఏర్పాట్లును ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు.

## అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణం



మల్లాపూర్‌లో ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బేతిసుభాస్‌రెడ్డి, కార్పొరేటర్ పన్నాల

నాచారం, మార్చి 30 ప్రభాతవార్త: మల్లాపూర్ డివిజన్‌లోని ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన శ్రీసీతారాముల కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఓల్డ్ మల్లాపూర్, అశోక్‌నగర్, నెహ్రూనగర్, తిరుమల అపార్ట్‌మెంట్, నందీశ్వరాలయంలో తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కళ్యాణ మహోత్సవ వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బేతిసుభాష్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో నాచారం ఇన్స్‌పెక్టర్ నందీశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనవాస్ రెడ్డి, బోదాసు లక్ష్మీనారాయణ, తండా వాసుగౌడ్, నర్సింగ్ రావు, శ్రీనివాస్, శ్రీకాంత్, ప్రవీణ్, రఘు పాల్గొన్నారు.

## గాయకుడు యశ్‌పాల్‌కు నిమ్స్‌లో వైద్య సేవలు



తెలంగాణ సాంస్కృతిక సారధి రాష్ట్ర కో-ఆర్డినేటర్, కవి, గాయకుడు యశ్‌పాల్‌ను నిమ్స్‌లో పరామర్శిస్తున్న గద్దర్

సైఫాబాద్, మార్చి 30 ప్రభాతవార్త: తెలంగాణ సాంస్కృతిక సారధి రాష్ట్ర కో-ఆర్డినేటర్, కవి, గాయకుడు యశ్‌పాల్‌కు ఊపరి తిత్తుల్లో ఇన్‌ఫెక్షన్ రావడంతో వారం రోజుల క్రితం నిమ్స్ ఆసుప్రతిలో చేరారు. నిమ్స్ వైద్యుల బృందం ఆయనకు వైద్య సేవలు అందిస్తున్నది. ఆయనను రాష్ట్ర మంత్రులు టి.హారీష్ రావు, వి.శ్రీనివాస్‌గౌడ్, సాంస్కృతిక సారధి ఛైర్మన్ రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తదితరులు సెల్‌ఫోన్‌లో పరామర్శించారు. ఈ మేరకు యశ్‌పాల్‌కు మెరుగైన వైద్యం అందించాలని వారు నిమ్స్ వైద్యులకు సూచించారు. కాగా ప్రజా గాయకుడు గద్దర్, ప్రముఖ కవి, గాయకుడు జయ్‌రాజ్ నిమ్స్‌కు వెళ్ళి యశ్‌పాల్‌ను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని అకాంక్షించారు. ధైర్యాన్ని ఇచ్చారు. యశ్‌పాల్ కోలుకుంటున్నట్లు తెలిసింది. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ పరంజ్యోతి, డాక్టర్ బీరప్పలు మాట్లాడుతూ యశ్‌పాల్‌కు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని త్వరగానే కోలుకుంటారని చెప్పారు.

## పెరిగిన ధరలకు అనుగుణంగా బీడి కార్మికులకు వేతనాలు పెంచాలి

సైఫాబాద్, మార్చి 30 ప్రభాతవార్త: రాష్ట్రంలోని వివిధ బీడి కంపెనీలలో పనిచేస్తున్న లక్షలాది మంది బీడి కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు చెల్లించాలని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. బీడి కార్మికుల వేతనాలు పెంచాలని బీడి కార్మిక సంఘాలు చేసిన పోరాటాల ఫలితంగా వెయ్యి బీడిలకు కనీస వేతనం 111.60 రూపాయల పెంచుతూ తీసుకున్న నిర్ణయిం పెరిగిన ధరలకు ఎంతమాత్రం సరిపోదని ఆయన విమర్శించారు. గతంలో జరిగిన వేతన ఒప్పందం ప్రకారం 201.20 పైసలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయిం కూడా ఎంత మాత్రం సరిపోదని వేతనాలు పెంచాలని, రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువులు ధరలు, పెట్రోల్, డిజీల్, వంట గ్యాస్ ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. బీడి కార్మికులలో అత్యధికంగా మహిళా కార్మికులు ఉన్నారని బీడిలు చుట్టడం వల్ల క్యాన్సర్ బారిన పడి కుటుంబాలకు దూరం అవుతూ ప్రాణాలను కోల్పోతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల ఆరోగ్య రక్షణకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రాములోరి కల్యాణంలో పాల్గొన్న మర్రి



**బేగంపేట..** బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ లోని శ్రీపద్మావతి గోదాసమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భాన్ని పురస్కరించుకొని అమరం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామ కళ్యాణం కార్యక్రమంలో సనత్‌నగర్ ఎమ్మెల్యే మర్రి శశిధరరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణాన్ని ఆయన తిలకించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో రాంగోపాల్‌పేట భాజపా నాయకులు చీరె శ్రీకాంత్, దయానంద్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గోపన్‌పల్లిలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



భక్తులకు అన్నసమారాధాన నిర్వహిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి దంపతులు

గచ్చిబౌలి, మార్చి 30 ప్రభాతవార్త : శ్రీరామనవమి పర్వదిన వేడుకలను గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోపన్‌పల్లి రంగనాథస్వామి దేవాలయం గుట్టమీద ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి గోపన్‌పల్లి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు భారీ ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్‌రెడ్డి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేయడంతో పాటు వేడకలకు హాజరైన భక్తులకు గంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నసమారాధన చేపట్టారు. అనంతరం నల్లగండ్ల నవోదయ కాలనీ, డైమాండ్ హైట్స్ తదితర కాలనీల్లో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## మెరుగైన ఆరోగ్యానికి ప్రాధాన్యత అవసరం

హైదరాబాద్, మార్చి 30,ప్రభాతవార్త: నేటికాలంలో ప్రతిఒక్కరూ తమతోపాటు,తమకుటుంబ సభ్యుల మెరుగైన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు వక్తలు అన్నారు. ఈమేరకు గురువారం బంజారాహిల్స్‌లో "ఆయుర్వేద, న్యూట్రిషనల్ సైన్స్‌తో సంపూర్ణ ఆరోగ్యం పొందడం "అనే అంశంపై ఆల్మండ్ బోర్డు ఆఫ్ కాలిఫోర్నియా చర్చా కార్యక్రమాన్ని నిర్వహించింది. దీనికి ఫిట్‌నెస్ ట్రైనర్ కిరణ్ డెంబ్లా, న్యూట్రిషన్ వెల్‌నెస్ డా.షీలా కృష్ణస్వామి, ఆయుర్వేద నిపుణులు డాక్టర్ నితిక కోహ్లి హాజరుకాగా రాజ్‌జె షెజ్జీ ఈచర్చకు మోడరేటర్‌గా వ్యవహరించారు. ఈచర్చా కార్యక్రమంలో గత దశాబ్ధ కాలంలో భారతీయ సంస్కృతిలో వస్తున్న మార్పుల గురించి చర్చించారు. విదేశీవంటకాలకు బదులుగా రుచిరమైన బాదములు, మిల్లెట్స్, ఉసిరికాయ, రెడ్‌రైస్ వంటివి తీసుకోవాలని సూచించారు. అలాగే డైట్, న్యూట్రిషన్, విభిన్న రకాల ఆహారాలను సరైన మోతాదులో తీసుకోవడం గురించి తెలుపుతూనే ఆయుర్వేదం, న్యూట్రిషనల్ సైన్స్ సహా భారతీయ ఆరోగ్యపద్దతుల గురించి వెల్లడించారు.





మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న కొంతం దీపిక తదితరులు, జెటీఎస్ కాలనీ శ్రీ వీరాంజనేయ భవానిశంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానంలో సీతారాముల కల్యాణం మహోత్సవంలో పట్టువస్త్రాలు సమర్పిస్తున్న దేదిప్య విజయ్‌కుమార్, బొల్లారంలోని కుటియా దేవాలయంలోని సీతారాముల కల్యాణం





తుకారాంగేట్ శ్రీ పహడి హనుమాన్ దేవాలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న తదితరులు, ఎర్రగడ్డ కల్పతరువు రెసిడెన్సీలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు, ముత్యాల తలంబ్రాలు తెస్తున్న ఎమ్మెల్యే మురాగోపాల్





4వ వార్డులో పూజలు చేస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులు, జక్కుల మహేశ్వర్‌రెడ్డి, నళిని కిరణ్ తదితరులు, గాయిత్రినగర్‌లో సీతారామల కల్యాణ మహోత్సవంలో అన్నదానం చేస్తున్న ఉత్సవకమిటీ అధ్యక్షులు లక్ష్మణ్‌గుప్తా, శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్





హైదర్ బస్తీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణంలో పాల్గొన్న మర్రి,శ్యాంసుందర్‌గౌడ్,కార్పొరేటర్లు చీరె సుచిత్ర,కొంతం దీపిక,కె.సరళ,ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, సంజీవయ్య నగర్‌లో పూజలు చేస్తున్న కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు రామకృష్ణ తదితరులు, శ్రీ రామ నవమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

# కమనీయం.. కల్యాణ వైభోగం

### కంటోన్మెంట్‌లో ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

**కంటోన్మెంట్..** ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. సీతారాముల కళ్యాణ మహోత్సవాలను పురస్కరించుకొని గురువారం మోండా డివిజన్‌లోని రెజిమెంటల్ బజార్, మారేడ్‌పల్లి, కుమ్మరిగూడ, చాపల బావి, టకార బస్తీ పరిసర ప్రాంతాల్లోని పలు దేవాలయాల్లో నిర్వహించిన వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న కొంతం దీపికను ఆలయ ఈఓ జి.సుధాకర్, చైర్మన్ సి.సంతోష్ యాదవ్, ప్రధాన అర్చకులు రాజేశ్వర శర్మలు దీపికను ఘనంగా సత్కరించారు.

**4వ వార్డులో..** 4వ వార్డులోని పికెట్, లక్ష్మినగర్, రామ్‌నగర్ పరిసర ప్రాంతాల్లోని దేవాలయాల్లో నిర్వహించిన శ్రీ రామనవమి వేడుకలకు మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మమతా రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి,మాజీ బోర్డు సభ్యులు నళిని కిరణ్, పాండు యాదవ్, ప్రభాకర్, బిఆర్ఎస్ నేత ముప్పిడి మధుకర్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**అడ్డగుట్టలో..** అడ్డగుట్టలోని వెంకట్‌నగర్, తుకారాం గేట్, పహాడిహన్ మాన్‌దేవాలయం, అడ్డగుట్ట జి.ఎం. అంజయ్య స్థూపం పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పహాడిహన్‌మాన్ దేవాలయం అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి నక్క మధు,కాసుల సుదర్శన్ రెడ్డి, శ్రీరాములు, క్రిష్ణ, కోటేశ్వర్ రావ్, వెంకటేశ్ గౌడ్, టి.అంజయ్యల సంయుక్తల ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలకు అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**వెంకట్ నగర్‌లో..** అడ్డగుట్ట వెంకట్‌నగర్‌లోని శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో బిజెపి మహంకాలి జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జి.హంసరాజ్ అధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు బిజెపి సీనియర్ నాయకుడు మద్దెర్ల శ్యామ్‌సుందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా మల్కాజిగిరికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త గుమ్మడి వెంకటసాయి క్రిష్ణ ఆధ్వర్యంలో వందలాది మందికి అన్నదానం చేశారు.

**తిరుమలగిరి..** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలోని అన్నికాలనీల్లో గురువారం సీతారాముల కల్యాణం వైభవోపేతంగా జరుపుకున్నారు. అందులో భాగంగా కంటోన్మెంట్ బోర్డు 7,8 వార్డులలోని తిరుమలగిరి, పెద్ద కమేళా, గంగయ్య బట్టీ, గాంధీ నగర్, బొల్లారంలోని రీసాల బజార్, శ్రీ సాయి హన్‌మాన్ దేవాలయం, కుటియా దేవాలయాల్లో సీతారాముల కళ్యాణం ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కుటియా దేవాలయంలో 8వ వార్డు మాజీ బోర్డు సభ్యులు లోకనాథ్ దంపతులు సీతారాముల కల్యాణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుటియా దేవాలయం నిర్వాహకులు విజయ్‌కుమార్, హరిబాబు, బి.ఎన్.ఉదయ్ కుమార్, కె.జి.రాజు, బీమ్‌రావ్, మోహన్ రావ్, రాజుకుమార్, గోవర్ధన్ యాదవ్, నిరంజన్, కె.జి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**యూసుఫ్‌గూడ..** సీతారాముల కల్యాణ మహోత్సవం వాడవాడల అన్ని దేవాలయాలలో కన్నుల పండువగా జరిగింది. వెంగళ్‌రావునగర్ జీటీఎస్ కాలనీలోని శ్రీ వీరాంజనేయ భవానిశంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవాలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పురవీధుల్లో కల్యాణ ఉత్సవమూర్తులను రథంపై ఊరేగించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయశాఖ ఆలయ చైర్మన్ చిన్న రమేష్‌తో పాటు ఆలయ కమిటిటీ సభ్యులు పాల్గొన్నారు.

**ఎర్రగడ్డ కల్పతరువు రెసిడెన్సీ ప్లాట్ ఓనర్స్ సొసైటీ ఆధ్వర్యంలో..** ఎర్రగడ్డ కల్పతరువు రెసిడెన్సీ ప్లాట్ ఓనర్స్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాము కల్యాణ మహోత్సవాన్ని గురువారం ఘనంగా జరిపించారు. ఉత్సవ కమిటీ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన కల్యాణంలో 600 మంది ప్లాట్ ఓనర్స్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో దాదాపు 5వేల మంది వరకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చేకూరి హనుమంతు నాయుడు, ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, పరంజ్యోతి, రమణారెడ్డి, ఉత్సవకమిటీ సభ్యులు రమేష్, జగదీష్, ఉమామహేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, డీ.వీ.వీ.రమణ, వెంకటచౌదరి, వెంకట్‌రెడ్డి, వేణు, చిన్న, సుబ్రహ్మమణ్యం, రేవంత్‌రెడ్డి, రఘువీర్, కిరణ్, సుజాత, శోభ, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం పురవీధుల్లో సీతారాములను శోభాయాత్ర వైభవోపేతంగా సాగింది.

**యూసుఫ్‌గూడ..** గాయిత్రినగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం దాదాపు 2వేల మందికి అన్నదానం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్ గుప్తా, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రంగనాథ్, సంయుక్త కార్యదర్శి చంద్ర వెంకటరమణ, కోశాధికారి రమ్‌కుమార్, సంక్షేమ సంఘం అధ్యక్షులు సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవ, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి రమణాచారి, ఎస్ శ్రీనివాసరావు, బిక్షపతిగౌడ్, సురేందర్‌రెడ్డి, విఠల్‌రెడ్డి పాల్గొన్నారు.

**లక్ష్మీనగర్‌లో..** సీతారాముల కల్యాణ మహోత్సవం వేడుకలు లక్ష్మీనగర్‌లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు. ఈ వేడుకలకు స్థానిక శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పాల్గొని ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లింగాల అయలయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, నార్లపురం మల్లేష్, కృష్ణా, కొమరయ్య, రవి, నాగేందర్, గురువారెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఆదేవిధంగా తులసీనగర్, వివేకానందనగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో స్థానిక శాసనసభ్యులు మధవరం కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామా కొండల్‌రెడ్డి, రోణంకి జగన్నాథం, తుంగం శ్రీనివాసరావు, గుత్తికొండ రామకృష్ణ, కొక్కిరాళ్ల ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**మోతీనగర్‌లో..** మోతీనగర్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు ఎన్ అంజిరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**సాయిబాబానగర్‌లో..** బోరబండ సాయిబాబానగర్‌లో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం వి.చిరంజీవి, కల్యాణి దంపతులు, బి.శ్రీనివాస్, దివ్యరేఖ దంపతులు ఆధ్వర్యంలో, సాయిబాబా కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, బస్తీ అధ్యక్షులు రమేష్‌నాయక్, పెద్ది రాజు, వెంకటేశ్వరరావు, పరుషరామ్, ప్రసాద్, నవీన్, ప్రేమ్, బస్వా, వెంకటాద్రి పాల్గొన్నారు.

### నేత్రపర్వంగా రాములోరి కల్యాణం

### ఆరుబయట స్వామివారి కల్యాణం

**చిక్కడపల్లి..** భద్రాచలం తర్వాత అంతటి మహిమాన్విత క్షేత్రంగా విరాజిల్లుతున్న నగరంలోని వివేకనగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని గురువారం సీతారాముల కళ్యాణమహోత్సవ వేడుక కన్నుల పండువగా సాగింది. అయోధ్య నగరాధిపతి దశరథ మహారాజు ప్రథమ పుత్రుడు రామచంద్రస్వామికి మిథిలా నగరాధిపతి జనకమహారాజు పుత్రి సీతామహాదేవిని ఇచ్చి వేదపండితులు బుగ్గాలక్ష్మీపతిశర్మ, కందాళ వెంకటాద్రి, పురుషోత్తమచారి, ఎస్‌బివిఎన్.ఆచార్యులు తదితరుల ఆధ్వర్యంలో కల్యాణక్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ జి.మురళీప్రసాద్, ఈవో మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్ కుమార్ పాల్గొ న్నారు.

### లక్ష్మీగణపతి ఆలయంలో వైభవోపేతంగా కళ్యాణోత్సవం

ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని పవిత్రమైన లక్ష్మీగణపతి ఆలయం గురువారం భక్తులతో పోటెత్తింది. శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవాన్ని వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, గాంధీనగర్ మాజీ కార్పొరేటర్ ముఠాపద్మానరేశ్ స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు.

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు.

**నిజాంపేట్..** శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నిజాంపేట్ శ్రీరామచంద్రస్వామి ఆలయంలో మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి దంపతులు గురువారం సీతారామచంద్రస్వామి కళ్యాణమహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణమహోత్సవానికి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ సీతారాముల వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భక్తులందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు. అదే విధంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో నాయకులు, కార్పొరేటర్లు శ్రీరాముడు, శ్రీ ఆంజనేయస్వామి ఆలయాల్లో శ్రీరాముడి కళ్యాణమహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

**బేగంపేట..** హైదర్‌బస్తీ శ్రీరామ భజన సభ, ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణంలో పలువురు రాజకీయ నాయకులు పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే మర్రిశశిధరరెడ్డి,మహంకాళీ బాజపా జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్,కార్పొరేటర్లు చీరె సుచిత్రా, కొంతం దీపిక ,కె.సరళా,ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కళ్యాణంలో శ్రీరామ భజనసభ కమిటీ సభ్యులు ప్రొద్దుటూరి మోహన్‌రావు,కొండా సంజయ్,ఉప్పు సుభాష్,సిద్దం శెట్టి శ్రీనివాసులు,హైదర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగెల్లి శ్రీనివాస్,యాంసాని శ్రీనివాస్,ధనలక్ష్మి శ్రీనివాస్,ఎర్రమల్లి సంతోష్ కుమార్‌లు అతిధులకు ఘనంగా స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలను అందించారు.

## ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలి



నానల్ నగర్‌లోని బాలికా భవన్‌లోని విద్యార్థినీలకు నోట్‌బుక్స్ పంపిణీ చేసి ముఖర్జీ

మెహిదీపట్నం, మార్చి 30, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలని పల్స్ హార్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ ముఖర్జీ అన్నారు. చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలలో భాగంగా గురువారం నానల్‌నగర్‌లోని రాధాకిషన్ భాలికా భవన్‌లోని విద్యార్థినీలకు డాక్టర్ ముఖర్జీ ఆధ్వర్యంలో 120 మంది విద్యార్థినీలకు ఉచితంగా నోట్‌బుక్స్, నిత్యవరసర సరుకులు అందించడంతో పాటు వారికి ఆరోగ్యం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవుడు జీవితంలో ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఉన్నత చదువులను చదవగలుగుతారన్నారు. ఎంతో మంది విద్యార్థులు పేదరికంతో ఉన్నత చదువులను మద్యలోనే ఆపివేస్తున్నారని, అలాంటి వారిని సేవాభావంతో ఆదుకొని ప్రోత్సహించాలన్నారు. సేవాభావం ప్రతి ఒక్కరిలో ఉంటే పేద వారు లేని సమాజం నిర్మితమవుతుంద న్నారు. పల్స్ హార్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి నెల సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తుండడం ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సమన్వయకర్త చందు శ్రీనివాసరావు సభ్యులు కరాటే కళ్యాణి, రాధాకిషన్ బాలిక భవన్ సెక్రటరీ జెన్నీ గుప్తా బాలికలు పాల్గొన్నారు.

## భక్తికి శ్రీరాముని చరిత్ర ఆదర్శప్రాయం

### కుటుంబ విలువలకి అన్నదమ్ముల అనుబంధానికి శ్రీరాముని చరిత్ర ఆదర్శప్రాయం : వడ్డేపల్లి రాజేశ్వరరావు



శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న రాజేశ్వరరావు

కెవిహెచ్‌బి కాలనీ, మార్చి 30, ప్రభాతవార్త : కుటుంబ విలువలకి అన్నదమ్ముల అనుబంధానికి స్వామి భక్తికి శ్రీరాముని చరిత్ర ఆదర్శప్రాయమని టిటిడి బోర్డు అడ్వైజరి కమిటీ సభ్యులు బిజెపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, బలానగర్, ఫతేనగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి, అల్లాపూర్, బాలాజీనగర్, మూసాపేట, వివేకానందనగర్ కాలనీ డివిజన్‌లలో గల పలు ఆలయాల్లో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో వడ్డేపల్లి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందనగర్‌లో గల ఆలయం వద్ద ప్రతేక పూజలు నిర్వహించి భక్తులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అద్వానీ సూర్యారావు, శ్రీనివాస్‌గౌడ్, నాగరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

### కెపిహెచ్‌బి కాలనీ వినాయక టెంపుల్‌లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న మండడి శ్రీనివాసరావు

కెపిహెచ్‌బి కాలనీ నాలుగో ఫేస్‌లో వినాయక టెంపుల్‌లో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ఊరేగింపు తలంబ్రాల కళ్యాణం తదుపరి 2000 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మం దడి శ్రీనివాసరావు హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు శేఖర్‌రెడ్డి, కోదండరామయ్య, బాలుల ఆధ్వర్యంలో శ్రీరామ కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది.

### రామాయణం గాథ కుటుంబ విలువలకి నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం : సత్యంశ్రీరంగం



పూజల్లో పాల్గొన్న సత్యంశ్రీరంగం

సకల జనలోక సంరక్షణ వేం శ్రీరామ పండుగ పరమార్థమని, రామాయణగాధ కుటుంబ విలువలకి స్ఫూర్తిదాయకమని పిసిసి సభ్యులు డాక్టర్ సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్‌లోని రామారావు నగర్‌లో వినాయక హనుమాన్ దేవాలయంలో, ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లోని హనుమాన్ దేవాలయంలో, బాలానగర్‌లో దుర్గాదేవి ఆలయంల ఓ రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి పుష్పరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవానికి సత్యంశ్రీరంగం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, రాజేందర్, నవీన్‌గౌడ్, నరసింహాయాదవ్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాజాగూడలో ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం



శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే గాంధీ, మాజీ కార్పొరేటర్ సాయిబాబా

గచ్చిబౌలి, మార్చి 30 ప్రభాతవార్త : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ సాయివైభవ్ కాలనీలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల శ్రీరామనామస్మరణ మద్య వేదపండితుల మంత్రోచ్ఛరణలతో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని చేపట్టారు. ఈ వేడుకలకు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు భారీ ఎత్తున పాల్గొని సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు. ఈ వేడుకలకు శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాలు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నల్లగండ్ల నవోదయ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో సైతం ఎమ్మెల్యే గాంధీ, మాజీ కార్పొరేటర్ సాయిబాబాలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లగండ్ల గ్రామంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు రంజిత్‌రెడ్డితో కలిసి మాజీ కార్పొరేటర్ సాయిబాబా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు స్థానిక కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## సంగీతం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుంది

**మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి**



సి.రామచంద్రమూర్తిలను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 30 ప్రభాతవార్త: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో ఆనందభైరవి సంస్థ అధినేత్రి, ప్రముఖ సినీనేపథ్యగాయనీ శారదాసాయి, మైత్రి అమృతవర్షిణి సంయుక్త ఆధ్వర్యంలో 'స్వరసిరి జరులు' పేరుతో హిందీ, తెలుగు సినీ సంగీత విభావరి కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ నీటిపారుదల కార్పొరేషన్ చైర్మన్, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి హాజరై ఈ కార్యక్రమంలో అద్భుతంగా గానం చేసిన వారిని సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో కిన్నెర సంస్థ కార్యదర్శి మద్దాళి రఘురామ్, డిఎఫ్ఐ చైర్మన్ డాక్టర్ కమలాకర్‌శర్మ, ప్రముఖ గాయకుడు వెంకట్ చెన్నబోలు(యుఎస్ఏ), విజ్జు చిలువేరు(యుఎస్ఏ), సినీనేపథ్యగాయకుడు భానుప్రకాశ్ ఉమాపతి, ఎం.నీరజ, వ్యాఖ్యాత, గాయకుడు ఉదయ్‌కుమార్‌ముద్గల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 92 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సి.రామచంద్ర మూర్తిలను ఘనంగా సత్కరించారు.

## ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి



4వ వార్డు గాంధీ నగర్‌లో పూజలు చేస్తున్న శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 30 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని ఎస్.జి.ఎఫ్. ఫౌండర్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకుడు ఎన్.శ్రీగణేష్ తెలిపారు. శ్రీ రామనవమిని పురస్కరించుకొని గురువారం కంటోన్మెంట్‌లోని రెజిమెంటల్ బజార్, వాల్మీకి నగర్, సంజీవయ్య నగర్, బాలంరాయి, ప్రాంతాల్లోని పలు ఆలయాల్లో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు.

## ఉత్సవాలల్లో పాల్గొన్న మంత్రి



శ్రీరామ నవమి ఉత్సవాలల్లో పాల్గొన్న మంత్రి తలసానిశ్రీనివాస్‌యాదవ్,బిఆర్ఎస్ నాయకులు నంద్‌బిలాల్

బేగంబజార్,మార్చి 30ప్రభాతవార్త: శ్రీరామ నవమి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం దూల్‌పేటలో నిర్వహించిన శ్రీరామ పల్లకిసేవాలో తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకిసేవాను ఆయన గోషామహల్ నియోకవర్గం బిఆర్ఎస్ నాయకులు నందకిషోర్‌వ్యాస్‌తో కలిసిప్రారంభించారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు ఆనంద్‌సింగ్,బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్,పూజావ్యాస్,ఎస్.ధన్‌రాజ్ పాల్గొన్నారు.

**రామమందిరంలో సీతారామకళ్యాణోత్సవంలో సన్మానం**



బేగంబజార్,మార్చి 30 పభాతవార్త:శ్రీరామ నవమిని పురస్కరించు కుని గురువారం చాదర్‌ఘాట్ చారిత్రాత్మకమైన రామాలయం మందిరంలో సీతారామ కళ్యాణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆలయకమిటి ప్రతినిధులు సీతారాములకు పట్టు వస్త్రాలను సమర్పించారు.ఆలయ కమిటి చైర్మన్ భాగయ్య,ప్రధాన కార్యదర్శి కె.ఎం.సంతోష్, ఆలయ ట్రస్టీ ముత్యాలగోవింద్‌రాజు,కమిటి ప్రతినిధులు విజయ్ కుమార్, రాజేందర్,మహేష్,ప్రేమ్‌కుమార్, రవి,గడ్డంకృష్ణ, సురేష్‌లతోపాటు వందలాదిభక్తులు పాల్గొన్నారు.







బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న మేయర్ మహేందర్‌గౌడ్ దంపతుల దృశ్యం, గంధంగూలోని జ్ఞాన వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ఉత్సవాల్లో పాల్గొన్న భక్తజనుల దృశ్యం, కిస్మత్‌పూర్‌లో సీతారాముల పల్లకి ఊరేగింపులో పాల్గొన్న బిఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్ తదితరులు.







కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్, మారేడ్‌పల్లిలో పూజలు చేస్తున్న చైర్మన్ సంతోష్ యాదవ్, ఈఓ సుధాకర్ తదితరులు, కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న మోతె శోభన్ రెడ్డి తదితరులు

# వాడ వాడలా వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

**కన్నుల పండవగా సాగిన కల్యాణోత్సవాలు**

**నార్సింగి..** గండిపేట మండలం లోని వాడ వాడలా "శ్రీరామ నవమి" వేడుకలు వైభవంగా జరిగాయి. అన్ని దేవాలయాల ఆవరణల్లో సీతారముల కళ్యాణోత్సవాలు సాంప్రదాయ బద్దంగా కన్నుల పండువగా సాగాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాలు, భక్తజనుల జైశ్రీరామ్... నినాదాల మధ్య హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడి కళ్యాణోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గురువారం తెల్లవారు ఝామున నుంచే ఆలయాలన్నీ అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేయించుకునేందుకు వచ్చిన భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల నిర్వాహకులు సైతం భక్తుల తాకిడిని ముందే పసిగట్టి భారీ ఏర్పాట్లు చేశారు. స్వామివారి కళ్యాణోత్సవాన్ని కనులారా చూసి తరించిన భక్తజనులందరికి నిర్వాహకులు అన్నదానం చేశారు. ఏ వాడ చూసినా జైశ్రీరామ్... జైజై శ్రీరామ్... అంటూ యువత, మహిళలు, చిన్నారులు కషాయ జెండాలు చేతబూని ఊరేగింపు నిర్వహించడమే కనిపించింది. బండ్లగూడ జాగీర్ పాత గ్రామంలో ఉన్న హనుమాన్ ఆలయంలో మేయర్ మహేందర్‌గౌడ్ దంపతులు సీతారాముల కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఏడే వార్డు కార్పోరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్ దంపతులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున కళ్యాణోత్సవాలలో పాల్గొని స్వామివారి కరుణా,కటాక్షాలకు పాత్రులయ్యారు. గంధంగూడలోని శ్రీ జ్ఞాన వేంకటేశ్వర స్వామి ఆలయలంలో సైతం శాస్త్రోక్తంగా సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహించారు. వందలాది మంది భక్తజనులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను స్థానిక కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్ ప్రారంభించారు. అలాగే మణికొండలో వాసవీ క్లబ్ నిర్వాహకుల ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామ నవమి వేడుకలకు చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు బుద్ధోలు శ్రీరాములు, నీలేష్ దూబె తదితరులు పాల్గొన్నారు. బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్‌లో శ్రీ సీతారాముల పల్లకిని బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, స్థానిక నాయకుడు సంగారెడ్డిలు మోస్తూ ఊరేగింపు నిర్వహించారు. బస్తీలు, కాలనీలు, గ్రామాలన్నీ రామనామంతో తరించిపోయాయి. ఆలయాలు, వాటి పరిసర ప్రాంతాలన్నీ కషాయమయంగా మారిపోయాయి. కొన్ని ఆలయాల వద్ద రామాయణం నాటకాలు ఆడారు. శ్రీరాముడి జీవిత చరిత్రను తెలిపే భక్తిగీతాలు, భజన పాటలు పాడి తరించారు.

**పూజలు నిర్వహించిన మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్**

**చిక్కడపల్లి..** శ్రీరామనవమి సందర్భంగా అడిక్‌మెట్‌లో వివిధ దేవాలయాలను మాజీ ఎంపి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు స్థానిక నేతలు మేడి సురేశ్, తిరుమల తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. మండప నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**చిక్కడపల్లి..** జై శ్రీరాం...జైజై శ్రీరాం, శ్రీరామచంద్ర భగవాన్‌కీ జై...అంటూ భక్తి పారవశ్యంతో జయజయధ్వానాలతో చిక్కడపల్లి శ్రీనివాసుడి ఆలయం హోరెత్తింది. శ్రీరామనవమి సందర్భంగా గురువారం సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నులపండువగా సాగింది. భక్తులు తిలకిస్తుండగా, వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ సీతారామచంద్రస్వామివారి తిరు కళ్యాణ మహోత్సవం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారంగా వైభవోపేతంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయం వ్యవస్థాపక వంశీయుడు జి.శ్రీనాథ్‌గౌడ్, ఆలయం ఈవో కె.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఉదయం సుప్రభాతసేవతో కార్యక్రమం ప్రారంభమైంది. బిందెతీర్థము, బాలభోగము, శ్రీ సీతారామచంద్రస్వామి వారికి పంచామృతాభిషేకం, అలంకరం వంటి కార్యక్రమాలను జరిపించారు. అనంతరం స్వామివారి ఎదురుకోళ్ళ సేవ, అనంతరం కళ్యాణ కార్యక్రమాన్ని జరిపించారు. నగరం నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు కళ్యాణోత్సవాన్ని కనులారా వీక్షించడానికి తరలివచ్చారు. కార్యక్రమంలో రామ్‌నగర్ కార్పొరేటర్ రవిచారి, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్పీరోడ్డు హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించిన చీరె, ఆర్డీవో తదితరులు

**బాగ్‌లింగంపల్లి సాయిబాబా ఆలయంలో వైభవంగా కళ్యాణం**

బాగ్‌లింగంపల్లి శ్రీ షిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం శ్రీరామనవమి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని సీతారాముల కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఆలయం వ్యవస్థాపక వైస్‌చైర్మన్ పెదోళ్ల గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్.ధర్మరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. షిరిడి సాయిబాబా వారికి ఎంతో ఇష్టమైన శ్రీరామనవమి బాబా సమాధికి ముందు ఆయన చేతులమీదుగా జరుగుతుండేది. ఈ రోజు కూడా అదే విధంగా జరిగింది. బాబావారికి వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య చందనోత్సవ అభిషేక కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. వేల సంఖ్యలో హాజరైన భక్తజనంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. సీతారాముల కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ శాసనసభ్యుడు ముఠాగోపాల్, రామ్‌నగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్, సిరిగిరి కిరణ్ తదితరులతో పాటు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

**లాలాపేట్‌లో ఘనంగా శ్రీసీతారాముల కళ్యాణవేడుక**

**తార్నాక..** లాలాపేట్‌లోని వినోభానగర్‌తో పాటు డివిజన్‌లోని ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకల్లో బీఆర్ఎస్‌కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్‌నగర్, సండేమార్కెట్, కిమ్తికాలనీ, శాంతినగర్‌లోని రామాలయంలో నిర్వహించిన కళ్యాణ వేడుకల్లో మోతె శోభన్‌రెడ్డి పాల్గొన్నారు. ఆలయ లద్యక్షులు నేతిరాములు గుప్తతో పాటు పలువురు పాల్గొన్నారు. అదేవిదంగా వినోభానగర్‌లోని వికాసతరంగిణి, వైష్ణవ నామ సంకీర్తన సదస్సు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో శోభన్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సదస్సు వ్యవస్థాపక అధ్యక్షులు గునసానిలక్ష్మి, శ్రీనివాసరావు, అధ్యక్షులు పి.మధవి నాగేందర్‌రావు, బీజేపీ నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, యూ.శారద మల్లేష్, తాళ్లగిరి, ప్రదీప్, గోపి, చరణ్, నరేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

**బేగంపేట..**బేగంపేట డివిజన్ లోని అన్ని శ్రీరామ ఆలయాలలో శ్రీరామ, సీతాదేవి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది.స్వామి,అమ్మ వార్ల కళ్యాణాన్ని కన్నులారా వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాల వద్ద బారులు తీరారు.ఈ సందర్భంగా ఆయా ఆలయాల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించారు.ఎస్పీరోడ్డు శ్రీ హనుమాన్ ఆలయంలో ఈ ఓ శ్రీనివాసశర్మ నేతృత్వంలో ప్రధాన అర్చకులు సీ.బద్రీనాధాచార్యులు,అర్చకులు సీ.శ్రీధరాచార్యులు తదితర బృందం ఆధ్వర్యంలో రాములోరి కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు.ఈ కళ్యాణంలో సికింద్రాబాద్ ఆర్డీవో వసంతకుమారి దంపతులు,రాంగోపాల్‌పేట భాజపా నాయకులు చీరె శ్రీకాంత్ తదితరులు పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు.పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి తీర్థ ప్రసాదాలను అందించారు.

## రసభరితం నేత్రపర్వం సృష్టినిధి కూచిపూడి రంగప్రవేశం

రవీంద్రభారతి, మార్చి 30 ప్రభాతవార్త : శ్రీరామనవమి పర్వదినాన ప్రముఖ నాట్యగురువు లక్ష్మీశంకర్ శిష్యురాలు సృష్టినిధి కూచిపూడి రంగప్రవేశం తన అభినయ నృత్యవిన్యాసాలతో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రసభరితం, నేత్రపర్వం, జనరంజకంగా జరిగి విచ్చేసిన అశేష ప్రేక్షకుల ప్రశంసలు, శుభాశీస్సులు అందుకుంది. ఈ సందర్భంగా నృత్యదీక్షాలయ సంస్థ వ్యవస్థాపకురాలు, నాట్యగురువు లక్ష్మీశంకర్ సృష్టినిధిని నృత్యదీక్షామణి బిరుదుతో ఘనంగా సత్కరించి ఆశీర్వదించి అభినందించారు. సృష్టినిధి తన కూచిపూడి రంగప్రవేశాన్ని ముందుగా ముత్తుస్వామి దీక్షిత్ విరచిత సిద్ధి వినాయక అంశంతో ప్రారంభించి, రాధికకృష్ణ అష్టపది, త్యాగరాజ కృతి కొలువై ఉన్నాడే కోదండపాణి, స్వరజతి పాహిమాం బృహన్నాయకే, జావళి వగలాడి బోధల, చివరిగా పరమ కరుణామయం పలయ తరంగం అంశంతో ప్రదర్శనను అద్భుతంగా ముగించింది. నట్టువాంగం వెంకట్ దీక్షితులు, గాత్రం శ్వేతాప్రసాద్, మృదంగం రేణుకప్రసాద్, వయోలిన్ చందర్‌రావు, వేణువు మురళి, ఉమావెంకటేశ్వర్లు అద్భుత వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ప్రొఫెసర్ పసుమర్తి రామలింగశాస్త్రి, కళరత్న సత్యప్రియ రమణ, డా. మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొని కళాకారిణి సృష్టినిధిని ఎంతగానో అభినందించి శుభాశీస్సులు అందించారు.



సృష్టినిధి కూచిపూడి నృత్యప్రదర్శనలో దృశ్యం

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

కంటోన్మెంట్, మార్చి 30 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణకు వచ్చే పార్లమెంట్ సమావేశల్లో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న ఛలో కలెక్టరేట్, ఏ ప్రిల్ 3న బిజెపి రాష్ట్ర కార్యాలయం ముందు చేపట్టనున్న మహా ధర్నాను విజయంతం చేయాలని ఎం.ఎస్.ఎఫ్.జాతీయ అధ్యక్షుడు చిప్పల పల్లి సోమశేఖర్ మాదిగ, కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీకిషన్ మాదిగ,జిల్లా అధ్యక్షుడు ఎన్.విజయరావ్ మాదిగలు డిమాండ్ చేశారు. మాదిగ సంగ్రామ యాత్ర పేరుతో గురువారం రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన బస్తీ యాత్రకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఎస్సీ వర్గీకరణపై కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేపడుతున్న మోసాన్ని ఎండగట్టారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9సంవత్సరాలైన ఎస్సీ వర్గీకరణ చేయకపోవడంతో మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సోమశేఖర్ మాదిగ, బాలనర్సి అమ్మ, శ్రీనివాస్, బాబమ్మ,రాములమ్మ, సర్వయ్య పాల్గొన్నారు.

## ఆలయాల వద్ద భారీ భద్రతా

## ప్రముఖుల రాకతో నిఘా నీడలో ఆలయాలు

చిక్కడపల్లి మార్చి 30 ప్రభాతవార్త: చిక్కడపల్లి పోలీసుసబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.వెంకటేశ్వర్లు, అదనపు డీసీపీ ఆర్.రమణారెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఏసీపీ యాదగిరి పర్యవేక్షణలో చిక్కడపల్లి, ముషీరాబాద్, గాంధీనగర్ ఇన్‌స్పెక్టర్‌లు ఎన్.సంజయ్‌కుమార్, జహంగీర్ యాదవ్, ఎన్.మోహన్‌రావు, చిక్కడపల్లి డీఐ పి.నరేశ్, డిఎస్ఐ కె.శిశుపాల్‌రెడ్డి, అడ్మిన్ఎస్ఐ కె.వెంకటరమణ, ఎస్ఐలు సిహెచ్.నాగరాజు, ఎ.సందీప్‌రెడ్డి, జె.కిరణ్‌కుమార్, సిహెచ్.శ్రీనివాస్‌రెడ్డి, పి.అభిలాష్ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా భారీ భద్రతా ఏర్పాటు చేశారు. కాగా వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, మహబూబ్‌నగర్ డిఎస్పి జి.మధు, చిక్కడపల్లి, ముషీరాబాద్ పోలీసుస్టేషన్ సిఐలు ఎన్.సంజయ్‌కుమార్, జహంగీర్‌యాదవ్ తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గణపతి దేవాలయ అర్చకుడి సస్పెన్షన్ : ఈవో వినోద్

కంటోన్మెంట్, మార్చి 30 ప్రభాతవార్త: సికింద్రాబాద్ స్టేషన్ సమీపంలోని చారిత్రాత్మ కమైన శ్రీ గణపతి దేవాలయం అర్చకుడు మురళీ కృష్ణను సస్పెండ్ చేసినట్లు ఆలయ ఈవో,డిప్యూటీ కమిషనర్ వినోద్ తెలిపారు. ఈ నెల 14,15 తేదీలలో జేఈవో అంజనా దేవి నేతృత్వంలో దేవాలయంలోని అభరణాల అ ప్రైజింగ్ జరిగింది. దేవాల యంలోని అందరి అర్చకుల వద్ద ఆధీనంలో, వాడుకలో ఉన్నవి లేనివి అభరణాలను అప్రైజ్ చేశారు. అయితే ఆలయ ప్రాంగణంలోని హన్‌మాన్ దేవాలయంలో పని చేస్తున్న అర్చకుడు మురళీ కృష్ణ వద్ద ఉన్న 6.50 కేజీల 9 వెండి అభరణాలు దేవదాయ శాఖ అధికారుల తనిఖీలో చూపించలేదు. వెండి అభరణాలపై అర్చకుడిని అధికారులు ప్రశ్నించగా లాకర్‌లో ఉన్నాయని, తాళం చెవులు పోయాయని మురళీ కృష్ణ అధికారులకు చెప్పి తప్పించుకున్నాడు. దీంతో ఈ నెల 15న ఈవో వినోద్ అర్చకుడికి మెమో జారీ 15 రోజులు గడిచిన అర్చకుడు మురళీ కృష్ణ నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. ఆయన చేసిన నిర్లక్ష్యంపై మురళీ కృష్ణను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. అర్చకుని వద్ద ఉన్న 6.50 కిలోల వెండి అభరణాలు చూపించే వరకు విధుల్లోకి తీసుకునే ప్రసక్తిలేదని ఈవో తెలిపారు.

## మంచి నీటి పొదుపు.. నీటి సంరక్షణపై అవగాహన సదస్సు



కార్యక్రమంలో పాల్గొన్న వాటర్ వర్క్స్ అధికారులు, ఉద్యోగులు

చార్మినార్, మార్చి 30 ప్రభాతవార్త : హసన్‌నగర్ జలమండలి, మమత ఎడ్యు కేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం హసన్‌నగర్ జలమండలి కార్యాలయం ఆవరణలో మంచి నీటి పొదుపు-నీటి సంరక్ష ణపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డిజిఎం అబ్దుల్ హకీం మాట్లా డుతూ బావి తరాలను కాపాడు కోవటానికి మంచి నీటిని వృధా చేయకుండ పొదుపు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.ప్రతీ ఒక్కరూ తమ ఇండ్లలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని ఆయన కోరారు.మేనేజర్ ఈశ్వర్ మాట్లాడుతూ జల రక్షణ కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్ర మంలో మమత ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధులు కె.సుభాష్ చంద్ర, ఎ.శివకుమార్, అంజిరెడ్డి,మేనేజర్ శ్రీనివాస్, జలమండలికి చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## నీటి సంపులోపడి బాలుడు మృతి



పేట్‌బషీరాబాద్, మార్చి 30 ప్రభాతవార్త: ఇంటి సమీపంలో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి సంపులోపడి బాలుడు మృతిచెందిన సంఘటన గురువారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బీహర్ రాష్ట్రానికి చెందిన హన్స్‌లాల్ తన భార్య,పిల్లలతో నగరానికి వలస వచ్చి దేవరాయంజల్లో నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. హన్స్‌లాల్ భార్యకు అనారోగ్యం చేయడంతో పిల్లలు ప్రియాంక, అంకిత్(3) ఇద్దరిని ఇంట్లోనే వదిలి సీఎంఆర్ ఆసుపత్రికి వెళ్ళారు. అయితే పిల్లలు ఆడుకుంటుండగా అంకిత్ ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మృతిచెందాడు. తన తమ్ముడు కోసం ప్రియాంక వెతుకుతూ చుట్టుపక్కల వారిని పిలువడంతో ఇంటి ప్రాంగణంలో వెతుకుతూ నీటి సంపులో పడిన అంకిత్‌ను బయటకు తీసి దగ్గరలోని ఏఆర్‌కే ఆసుపత్రికి తరలించారు. బాలుడిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందాడని వైద్యులు నిర్ధారించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## సీతారామ కల్యాణోత్సవ వేడుకల్లో భక్తులు

అఫ్జల్‌గంజ్,మార్చి 30 ప్రభాతవార్త: ఉస్మాన్‌గంజ్‌లోని పోటాటో, గ్లారిగిన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతియేటా మాదిరిగానే ఈ యేడుకూడా శ్రీసీతారామా క్యాణోత్సవాన్ని పచ్చటి పందిరిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.క్యాతంరాధాకృష్ణ,నరేందర్,సి.పరమేశ్వర్,శశికాంత్,ఆనంద్,మురళీ,ప్రదీప్‌ఠరా, గోపాల్‌లుపాల్గొన్ని సీతారామ స్వాములకు ప్రత్యేక పూజలు చేశారు.భక్తులకు అన్నదానం చేశారు. పురానాపూల్ స్వామి వివేకనందనగర్ కనకదుర్గ దేవాలయంలో సంతోష్‌పంతులు ఆధ్వర్యంలో సీతారామకళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.


**THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD**
**A.S No: 206 of 2022**

**Between:**
Pochigari Yadamma @ Jogu Manemma and others
**.... Appellants/Plaintiffs.**
**AND**
Pochigari Balamma (died) and others
**... Respondents/Defendants.**

To,
1. Pochigari Manikyam, S/o: late Yellaiah, aged 58 years, R/o: H.No:2-86, Isnapuram (V), Patancheru (M), Sangareddy District.
2. Pochigari Shobha @ Kurma Laxmi, W/o: Shankaraiah, aged 49 years, R/o: H.No:1-13, Isdresham Village, Patancheru Mandal, Sangareddy District.
3. G.Jagath Rao, S/o: Narsing Rao, aged 52 years, R/o: H.No:3-5-76/10, Plot No:621, Vivekananda Nagar, KPHB, Kukatpally, Hyderabad.

Sir/Madam,
Please take notice that the above named Appellants have filed an appeal vide A.S. No. 206 of 2022 before the Hon'ble High Court at Hyderabad aggrieved by the Judgement and Decree passed in O.S. No. 02 of 2018 on the file of Hon'ble V Addl. District & Sessions Judge Medak at Sangareddy for seeking Partition and Separate possession. You are hereby directed to appear in A.S. No. 206 of 2022 before the Hon'ble High Court at Hyderabad in person or through a Counsel on or before 18-04-2023 failing which, appropriate orders will be passed in the above A.S. No. 206 of 2022 without any further notice to you.
(BY ORDER OF THE COURT)
**PALLE SRIHARINATH**
Counsel for Appellants.
High Court at Hyderabad
**Mobile No. 8919131415**
**Dt. 28-03-2023**
**Hyderabad.**



**IN THE COURT OF THE HON'BLE IV ADDL. JUNIOR CIVIL JUDGE, M.M. DISTRICT, AT L.B. NAGAR**
**O.S. No. 137 OF 2023**

Between:
**Sri KARANAM BALAGANGADHAR & OTHERS ...Plaintiffs**
AND
**1) The Tahsildar,** Mandal Revenue Officer, Uppal Mandal, Mechal-Malkajgiri District.
**2) All Concerned ...Defendants**

**PUBLIC NOTICE**
Please take notice that the above mentioned plaintiffs have filed the above suit to declare them as Legal Heirs of **Late Smt. K. JAYAPRADA,** against **1) The Tahsildar,** Uppal, Medchal-Malkajgiri District and **2) All Concerned.** The above matter is posted to **24.04.2023** for calling objection from concern person/s and their written statement if any, hence the concern person/s if any are hereby required to appear before the Hon'ble Court on 24.04.2023 at 10.30 A.M. either in person or through an Advocate, duly instructed by you concern failing which the matter will be decided exparte.
By Order of the Court
**Sd/- B. RATHNAKAR RAO**
**Advocate**
H.No.24-22, Sivapuri, Malkajgiri, Hyderabad-500047.
Phone Number: **9247483014.**



**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client a reputed Home Finance Company decided to grant loan to M/s. Swapna Graphics by securing the schedule of property. Sri. B. Narsaiah, S/o Rajaiah, aged about 80 years, Occ: Retd. Govt. Servant, R/O H. No. 15-4-364, Osman Shahi, Gowliguda, Hyderabad, Telangana State, states on his approaching my client claiming himself as the owner of below mentioned schedule of property registered as Sale Deed Doc. No. 1050/1977 executed on 19.12.1977 (as per Complaint) and registered by A.P. Housing Board on 28.12.1977 before SRO, Doodbowli, came up with documentary proof that the said document was lost on 06.12.2005 at 3.00 PM and a Police Certificate was obtained by him on 12.12.2005. But Public Notice was not issued by him. Now he is willing to transfer the property to one of his relation to create mortgage the below shown schedule of property as a security to the loan.
Any person/s, Financial Institutions, Banks having right, title, objections or claims in respect of the schedule of property shall submit their claims within 7 days from the date of publication to the undersigned along with documentary evidence proof and no claims shall be entertained thereafter.
**SCHEDULE OF PROPERTY:** (As per Sale Deed Doc. No. 1050/1977). All that piece and parcel of Plot (H. No. 15-4-364) admeasuring 30.55 Sq.yds., or 25.57 Sq. Meters., situated at Osman Shahi, (Gowliguda) Hyderabad, and bounded by: **NORTH:** By Lane; **SOUTH:** By Seri; **EAST:** By H.No.15-4-364; **WEST:** 20' Wide Road.
**Sd/-Dr. C.S. CHAKRAVARTHY**
**ADVOCATE**
Chamber at Ground Floor, H.No.16-11-16/T/4, "Master's Nilayam", West Prashanth Nagar, Moosarambagh, Hyderabad - 500 036, Telangana State.
**Cell No. 9391046708, 7901240898, 40-35888927**



**IN THE COURT OF THE X JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT AT : HYDERABAD**
**O.S.No. 1564 of 2023**
**BETWEEN :**
Annapurna Waghray & Others **...Plaintiffs**
**AND**
All Concerned & another **...Defendants**
To,
All Concerned
Madam/Sir/s,
Please take notice that the above Plaintiffs have filed the above Suit for declaration of Legal Heirs of Late Sri Kaviraj Karan Rai Sohni @ Karan Rai Sohni and Late Smt. Durga Devi Sohni. The matter is posted to 19-04-2023 at 10.30 A.M. If anybody has got any objection or right for grant of the above relief in favour of the above said Plaintiffs, they may appear and file their objection before the said court on the said date. Otherwise the matter will be decided in the absence as per the rules.
**(BY ORDER OF THE COURT)**
**Smt. D.Padmavathi & Associates**
**Advocates**
H.No.1-1-341/2&3, IInd Floor, Vivek Nagar, Opp: Hanuman Temple, Chikkadpally, Hyderabad, T.S.
**Mobile No. 9885392482.**



**IN THE COURT OF THE III JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT AT : HYDERABAD**
**O.S.No. 1555 of 2023**
**BETWEEN :**
Padmavathi & Another **...Plaintiffs**
**AND**
All Concerned & another **...Defendants**
To,
All Concerned
Madam/Sir/s,
Please take notice that the above Plaintiffs have filed the above Suit for declaration of Legal Heirs of Late Sri K.Asharam Sohni. The matter is posted to 19-04-2023 at 10.30 A.M. If anybody has got any objection or right for grant of the above relief in favour of the above said Plaintiffs, they may appear and file their objection before the said court on the said date. Otherwise the matter will be decided in the absence as per the rules.
**(BY ORDER OF THE COURT)**
**Smt. D.Padmavathi & Associates**
**Advocates**
H.No.1-1-341/2&3, IInd Floor, Vivek Nagar, Opp: Hanuman Temple, Chikkadpally, Hyderabad, T.S.
**Mobile No. 9885392482.**



**IN THE COURT OF THE X JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT AT : HYDERABAD**
**O.S.No. 1564 of 2023**
**BETWEEN :**
Annapurna Waghray & Others **...Plaintiffs**
**AND**
All Concerned & another **...Defendants**
To,
All Concerned
Madam/Sir/s,
Please take notice that the above Plaintiffs have filed the above Suit for declaration of Legal Heirs of Late Sri Kaviraj Karan Rai Sohni @ Karan Rai Sohni and Late Smt. Durga Devi Sohni. The matter is posted to 19-04-2023 at 10.30 A.M. If anybody has got any objection or right for grant of the above relief in favour of the above said Plaintiffs, they may appear and file their objection before the said court on the said date. Otherwise the matter will be decided in the absence as per the rules.
**(BY ORDER OF THE COURT)**
**Smt. D.Padmavathi & Associates**
**Advocates**
H.No.1-1-341/2&3, IInd Floor, Vivek Nagar, Opp: Hanuman Temple, Chikkadpally, Hyderabad, T.S.
**Mobile No. 9885392482.**



**IN THE COURT OF THE III JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT AT : HYDERABAD**
**O.S.No. 1555 of 2023**
**BETWEEN :**
Padmavathi & Another **...Plaintiffs**
**AND**
All Concerned & another **...Defendants**
To,
All Concerned
Madam/Sir/s,
Please take notice that the above Plaintiffs have filed the above Suit for declaration of Legal Heirs of Late Sri K.Asharam Sohni. The matter is posted to 19-04-2023 at 10.30 A.M. If anybody has got any objection or right for grant of the above relief in favour of the above said Plaintiffs, they may appear and file their objection before the said court on the said date. Otherwise the matter will be decided in the absence as per the rules.
**(BY ORDER OF THE COURT)**
**Smt. D.Padmavathi & Associates**
**Advocates**
H.No.1-1-341/2&3, IInd Floor, Vivek Nagar, Opp: Hanuman Temple, Chikkadpally, Hyderabad, T.S.
**Mobile No. 9885392482.**

# లబ్ధిదారులమైన మమ్మల్ని అర్హులుగా గుర్తించాలి



హైకోర్టు ఉత్తర్వులను చూపిస్తున్న నాగోల్ లబ్ధిదారులు

**ఎల్.బి.నగర్, మార్చి 30 ప్రభాతవార్త :** ప్రభుత్వం తమకు ఇచ్చిన పట్టాలను అమలు చేయాలని సభారి ఎస్సీ, ఎస్టీ, బీసీ వెనుకబడిన తరగతుల ఇళ్ల అభివృద్ధి సంఘం అధ్యక్షురాలు డప్పు ఎల్లమ్మ, ఉపాధ్యక్షురాలు ఈరమళ్ల మంగమ్మ, ప్రధాన కార్యదర్శి మల్లేపల్లి రాములు, సహాయ కార్యదర్శి బద్దం స్వరూప తదితరులు అధికారులను కోరారు. గురువారం నాగోల్లో పట్టాలని చూపిస్తూ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నాగోలు గ్రామంలో సర్వే నంబర్ 96/1లోని ప్రభుత్వ భూమిలో 316మంది పేదలకు ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపికచేసి ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిందన్నారు. హుడా లేఅవుట్‌ను కూడా అధికారులు ఆమోదించారు. గృహ నిర్మాణ పథకం (వాంబే పథకం) ద్వారా పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని లబ్ధిదారులు కోరగా మంజూరు చేశామన్నారు. నాగోలోని పేదలు వాంబే పథకం కింద రూ. 6,110 డీడీలను ప్రభుత్వానికి చెల్లించారని తెలిపారు. గతంలో గుడిసెలు వేసుకున్నవారికి పట్టాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించిందని, 2017లో హైకోర్టులో కేసు వేసి ఉత్తర్వుల కాపీ తెచ్చుకున్నామన్నారు. నాగోల్ గ్రామస్తులకు గతంలో ఇచ్చిన పట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సాయం రాష్ట్ర నాయకులు డప్పు వినోదకుమార్, సబ్యులు కంటికంటి పెంటమ్మ , బొడ్డుపల్లి యాదమ్మ. మణెమ్మ. ఎరుకుడు ఆండాళ్లు పాల్గొన్నారు.

# ఉప్పల్ సర్కిల్లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి, ఆలయ చైర్మన్ గాయం శ్రీధర్‌రెడ్డి, తహసీల్దార్ కె.గౌతమ్‌కుమార్ తదితరులు



కల్యాణంలో పాల్గొన్న ఎన్వీఎస్ఎస్, కార్పొరేటర్ శ్రీవాణి



పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ గీత ప్రవీణ్ తదితరులు



పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ రజితపరమేశ్వర్‌రెడ్డి, అంజిరెడ్డి

**ఉప్పల్, మార్చి 30 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలుప్రాంతాల్లో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ, చిలుకానగర్ తదితర ప్రాంతాల్లో ఆలయ పండితులఆధ్వర్యంలో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఉప్పల్‌లోని సుప్రసిద్ధ శ్రీరామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు వేద మంత్రోచ్చరణాల మధ్య నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అనువంశిక ధర్మకర్తల ఆధ్వర్యంలో ఆలయంలో స్వామి వారి కల్యాణోత్సవాలు నిర్వహించారు. హబ్సిగూడ శ్రీ మహంకాళి, రామమందిరంలో జరిగిన కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఆలయ చైర్మన్ గాయం శ్రీధర్‌రెడ్డి, తహసీల్దార్ కె.గౌతమ్‌కుమార్, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎల్.భాగ్యలక్ష్మి పలువురు ఆలయ కమిటి నేతలు పాల్గొని పూజలు నిర్వహించారు. ఉప్పల్ గణేష్‌నగర్‌లోని స్వయంబు శ్రీ అంజనేయస్వామి ఆలయ ట్రస్టీలు కె.అంజిరెడ్డి, వైస్‌చైర్మన్ హనుమంతు, కొండల్‌రెడ్డి, వై.మోహన్‌రెడ్డి, వై.సాయిరెడ్డి, పి.రమేష్, సత్యనారాయణ గుప్త, పూజారి శేషాచార్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మాజీఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి, బిజెపి అర్బన్ అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్‌రెడ్డి, బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఉప్పల్ ఎన్‌జీఆర్ఐ వద్ద శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎల్. భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో రామచంద్రస్వామి కల్యాణోత్సవాలు నిర్వహించారు. అదే విధంగా బీరప్పగడ్డ రామాలయంలో ఆలయ కమిటి నేతలు మేకల శివారెడ్డి, మహంకాళి నరసింహా, నెర్ధం భాస్కర్‌గౌడ్ తదితరుల ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణోత్సవాలు నిర్వహించారు. ఉప్పల్ వెలుగుగుట్ట శ్రీ దుర్గామల్లికార్జునస్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీ ప్రసన్న అంజనేయస్వామిఆలయంలో కార్యనిర్వహణ అధికారి సుబ్రహ్మణం, గౌరిగె మల్లేష్, నాగమణి, మంజుల పూజలు నిర్వహించారు. ఉప్పల్ రాఘవేంద్రకాలనీ, సీతారామకాలనీలో జరిగిన కల్యాణోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, పల్లె రాజ్‌కుమార్, రమేష్‌గౌడ్, బజారు జగన్‌గౌడ్, అంజిరెడ్డి, రామానుజం తదితరులు పాల్గొన్నారు.

**రామంతాపూర్‌లో...** రామంతాపూర్ శ్రీనగర్‌కాలనీలో జరిగిన కల్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్, బిజెపి నేతలు రేవు నరసింహా, తాళ్ల బాలకృష్ణ, సంకూరి కుమారస్వామి, వేముల వెంకట్‌రెడ్డి, ఇలిటం నరసింహారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగా నాగోల్ సీతారామ కళ్యాణ మహోత్సవం



కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం

**ఎల్.బి.నగర్, మార్చి 30 ప్రభాతవార్త :** నాగోల్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి గోదా సమేత శ్రీవేణుగోపాల, అష్టలక్ష్మిదేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోనే నాగోల్‌లో అత్యంత వైభవంగా వేలాది మంది భక్తుల కోలాహలంమధ్య కల్యాణ వేడుకలు నిర్వహించారు. ఈనెల 27వ తేదీనుంచి 31వతేదీ వరకు కళ్యాణ బ్రహ్మోత్సవాలు దేవాలయంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో పాల్గొన్న వేలాదిమంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, దేవాలయం చైర్మన్ యేగ్గే మల్లేశం, రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, డైరెక్టర్లు ఇంద్రాల ముత్యాల గౌడ్, నాగోల్ సుధాకర్ చారి, వస్పరి శంకర్ కురుమ, గోల్కొండ మైసయ్య, సిద్దాల దానయ్య, కట్ట ఈశ్వరయ్య గౌడ్, కొలన్ నరసింహ గౌడ్, చింతల రవీందర్‌నాథ్‌యాదవ్, అనంతల శ్రీనివాసరెడ్డి, చెరుకు ప్రశాంత్‌గౌడ్, బద్దం రవీందర్‌గౌడ్, పోచంపల్లి మనీష్‌రెడ్డి, బద్దం రామకృష్ణగౌడ్ పాల్గొన్నారు.

# బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్‌లో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, మార్చి 30 ప్రభాతవార్త :** శ్రీరామనవమి సందర్భంగా బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి డివిజన్‌పరిధిలోని బాలాజీనగర్, వైదేహినగర్ సాయి బాబాఆలయం, బి.యన్.రెడ్డి.నగర్, ఎస్‌కేడినగర్ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం తదితర కాలనీలలోని నిర్వహించిన శ్రీ సీతారామస్వామి కళ్యాణం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, కాలనీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా సాహెబ్‌నగర్‌లోని శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగిన రాముల వారి కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆలయ చైర్మన్ కొత్త శ్రీధర్‌గౌడ్, కార్పొరేటర్ లచ్చిరెడ్డి, కటికరెడ్డి అరవిందరెడ్డి, ఉమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



కళ్యాణ వేడుకల్లో శోభన్ రెడ్డి, బండారి లత

**తార్నాక, మార్చి 30 ప్రభాతవార్త:** తార్నాక డివిజన్ పరిధిలోని శ్రీపురికాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీసితారాముల కళ్యాణ వేడుకల్లో బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్రఅధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి,మాజీ కార్పొరేటర్ బండారి లత పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు శివరామిరెడ్డి, సభ్యులు రావుల రఘు, యూ.రాము, నాగిరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు. అదేవిదంగా ఇందిరానగర్ బి కాలనీలో షిరిడి సాయిబాబా, హనుమాన్, శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణ వేడుక ఘనంగా నిర్వమించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సత్యనారాయణ, కార్తిక్ గార్డెన్‌యజమాని విఠల్,జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వేడుకల్లో పాల్గొన్న జీవిత రాజశేఖర్



మన్సూరాబాద్‌లో ముత్యాల తలంబ్రాలతో జీవిత రాజశేఖర్, ఎంఎల్సి ఏవిఎన్‌రెడ్డి, కొప్పుల

**మన్సూరాబాద్, మార్చి 30 ప్రభాతవార్త:** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో శ్రీ రామనవమి వేడుకలు పలు కాలనీలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మన్సూరాబాద్‌లోని శ్రీ రామనగర్ కాలనీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి బిజెపి ఎంఎల్సి ఏవిఎన్‌రెడ్డితో పాటు సినీ నటి , బిజెపి నాయకురాలు జీవితా రాజశేఖర్‌లు హాజరై సీతారాముల వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ మహోత్సవానికి కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఎల్బినగర్ నియోజకవర్గంలోని ఆర్టీసి కాలనీలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఎల్బినగర్ కాంగ్రెస్ ఇంచార్జీ మల్‌రెడ్డి రాంరెడ్డి హాజరైన దృశ్యం.

# దాహార్తికి చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం : ఎమ్మెల్యే బేతి



మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భేతి

**కుషాయిగూడ, మార్చి 30 ప్రభాతవార్త :** వేసవిలో పాదచారులదాహార్తి తీర్చడానికి మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్న పోలీసులు కంటి ఆసుపత్రి సేవలు అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈసీఐఎల్ చౌరస్తా,రాధిక, వంపుగూడ చౌరస్తాలలో పోలీస్ కంటి ఆసుపత్రి అధినేత నందనంపాటి రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాలను ఆయన లయన్స్ ఆసుపత్రి చైర్మన్ మాజీ కార్పొరేటర్ కొత్త రామారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనాకాలంలో లక్షలాది మందికి అన్నదానంతో పాటు సహాయం అందిస్తున్న రామాంజనేయులుకు సన్మానం చేశారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం రవికుమార్, వెంకటేశ్వర్ రెడ్డి కుమారస్వామి బేతాళ బాల్‌రాజ్ రాజశేఖర్ రెడ్డి భాస్కర్ రెడ్డి కాసం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ కళ్యాణంలో పాల్గొన్న చల్లా



కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న చల్లా నరసింహారెడ్డి

**ఎల్.బి.నగర్, మార్చి 30 ప్రభాతవార్త :** సరూర్‌నగర్ చౌడి శ్రీ విజయ రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా జరిగిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముడు అందరికీ ఆదర్శ ప్రాయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకర్ యాదవ్, మహేందర్ యాదవ్, నర్సింగ్ గౌడ్, అంజయ్య, దత్తాత్రి, మీర్‌పెట్ కార్పొరేటర్ చల్లా బాల్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో ఘనంగా సీతారామ కళ్యాణం



శోభయాత్రలో పాల్గొన్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ తదితరులు



కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రేమ్‌కుమార్, సుధాకర్‌రెడ్డి

**మల్కాజిగిరి, మార్చి 30 ప్రభాతవార్త :** ఈస్ట్‌ఆనంద్‌భాగ్ డివిజన్‌లో నిర్వహించిన శోభయాత్ర, వసంతపురి కాలనీలో అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించిన రాముల వారి కళ్యాణంలో కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్ పాల్గొని పూజలు నిర్వహించారు. అదే విధంగా ఆనంద్ భాగ్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా అధికార ప్రతినిధి సతీష్‌కుమార్ ప్రత్యేక పూజలు చేసారు.



హబ్సిగూడలోని కోదండ రామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు చేస్తున్న చిన్నారులు (ప్రభాతవార్త, ఉప్పల్)



అనాజ్‌పూర్ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న టిపిసిసి చిలుక మధుసూదన్‌రెడ్డి దంపతులు (ప్రభాతవార్త, అబ్దుల్లాపూర్‌మెట్)

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



పూజలు నిర్వహిస్తున్న సత్తయ్య దంపతులు తదితరులు

**తుర్కయంజాల్, మార్చి 30 ప్రభాతవార్త:** ప్రజలకు డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. తుర్కయంజాల్ శ్రీరాంనగర్ కాలనీలోని రామాలయంలో, సూరజ్‌నగర్‌లోని హనుమాన్ దేవాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి సత్తయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తకుర్మ కళమ్మ, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీగోపాల్‌రెడ్డి, పుల్లగుర్రం విజయానంద్‌రెడ్డి, చెవుల దశరథ, కొంతం యాదిరెడ్డి, జొన్నాడ సుదర్శన్ రెడ్డి, గౌని వీరస్వామి గౌడ్, ఆర్ల కృష్ణ, కొత్తకుర్మ టిల్లు తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



జిల్లెలగూడ కళ్యాణోత్సవంలో సబితా ఇంద్రారెడ్డి



మీర్‌పేట్‌లో స్వామివారిని దర్శించుకున్న తీగల కృష్ణారెడ్డి



కళ్యాణం నిర్వహిస్తున్న పారిజాత దంపతులు



బాలాపూర్ కళ్యాణోత్సవంలో యెల్మేటి అమరేందర్‌రెడ్డి



పీఠంలో కళ్యాణం నిర్వహిస్తున్న గోపాలకృష్ణానందస్వామి

**సరూర్‌నగర్, మార్చి 30 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లలో గురువారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు కనుల పండువగా జరిగాయి. జిల్లెలగూడలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అదే విధంగా ఆర్ఎన్‌రెడ్డి అభయాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి కళ్యాణ వేడుకలను తిలకించారు. మాజీఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మీర్‌పేట్ బురుజు సమీపంలోని ఆంజనేయ స్వామి ఆలయం, ఆర్ఎన్‌రెడ్డి నగర్‌లలోజరిగిన వేడుకలకు హాజరై పూజలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ నాదర్‌గుల్‌లోని శ్రీ విశ్వక్సేన సహిత శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన కళ్యాణానికి హాజరై పూజలు జరిపారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి జిల్లెలగూడ, మీర్‌పేట్‌లోని వివిధ ప్రాంతాల్లో జరిగిన వేడుకలకు హాజరయ్యారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు బాలాపూర్, బాలాజీనగర్, గ్రీన్‌రిచ్ కాలనీల్లో జరిగిన కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్నారు. మహేశ్వరం నియోజకవర్గ టిఆర్ఎస్ మాజీ ఇంఛార్జి కొత్త మనోహర్‌రెడ్డి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన వేడుకలకు హాజరయ్యారు. టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి బాలాపూర్ వేణుగోపాలస్వామి ఆలయం, దేవతలగుట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగిన కార్యక్రమాలకు హాజరై పూజలు జరిపారు. రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్‌గౌడ్ జిల్లెలగూడ దీన్‌దయాళ్‌నగర్ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు.

**ద్వారకామాయి పీఠంలో...** మీర్‌పేట్ ప్రశాంతిహిల్స్‌లోని శ్రీ ద్వారకామాయి సాయిబాబాపీఠంలో పీఠాధిపతి గోపాలకృష్ణానందస్వామి మంగళశాసనములతో శ్రీ సీతారాముల కళ్యాణం జరిగింది. ఈ కళ్యాణ వేడుకలకు టిటిడి బోర్డు మెంబర్, ఎంపి బండి పార్థసారథిరెడ్డి, మాజీ చీఫ్ జస్టిస్ ఈశ్వరయ్య, జడ్జి రమేష్‌తో పాటు పలువురు హాజరై పూజలు చేశారు.

# మలక్‌పేటలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న అనితానాయక్, రాజేశ్వర్ తదితరులు



వేడుకలను నిర్వహిస్తున్న చైర్మన్ మాణిక్‌రెడ్డి తదితరులు



మారుతిమందిర్‌లో కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



శోభాయాత్రను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, మార్చి 30 ప్రభాతవార్త :** మలక్‌పేట మార్కెట్‌లోని శ్రీ గరుడ అభయాంజనేయస్వామి ఆలయంలో శ్రీరామ కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ అనితానాయక్,డైరెక్టర్లు మైల రవికాంత్, బట్కిరి విద్యానంద్, రాముయాదవ్, ఆలయ చైర్మన్ బాలరాజ్, నాగరాజు, మల్లేషం, దేవర రాజేశ్వర్, వంజరి వినోద్‌కుమార్, వ్యాపారస్తులు తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. అదే విధంగా మూసారాంబాగ్ డివిజన్ శాలివాహననగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దొంతుల మాణిక్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు జంగయ్యగౌడ్, సభ్యులు వాల్మీకి, అశోక్‌రాజ్, అర్చకులు శ్రీనివాసాచార్యులు తదితరులు పాల్గొన్నారు. దిల్‌సుక్‌నగర్ మారుతీమందిర్‌లో స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఇఓ వివిఎన్‌వి సత్యనారాయణ, నిర్వాహకులు గోవర్ధన్, అర్చకులు ప్రహ్లాద్‌జోషి, అశోక్‌జోషి, నాయుడు, బద్దం సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మూసారాంబాగ్ డివిజన్‌లోని పలు దేవాలయాల్లో జరిగిన స్వామివారికల్యాణంలో డివిజన్ కార్పొరేటర్ బొక్కా భాగ్యలక్ష్మి పాల్గొని పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. అదేవిధంగా సాయినగర్ శ్రీ పోచమ్మ ఆలయంవద్ద శోభాయత్రను ఆమె జెండా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సందడి సురేందర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, విజయ్‌కాంత్, దేవేందర్, సురేందర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు. మలక్‌పేట పల్టాన్‌లోని శ్రీ హరిహరక్షేత్రంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ సూగూరు రమేష్, ఇఓ జోషిమార్తండరావు, అర్చకులు శ్రీనివాసాచార్యులు, చంద్రశేఖరశర్మ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. సలీంనగర్ గణపతి ఆలయంలో చైర్మన్ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నవమివేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఓల్డ్‌మలక్‌పేటలోని శ్రీ రామచంద్రస్వామి ఆలయంలో చైర్మన్ అమర్‌నాథ్‌గౌడ్, బాబు సుదర్శన్ ఆధ్వర్యంలో నవమి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, చౌకి రవికుమార్, బాబు శ్రీనివాస్, నర్సింహ్మా, చీపురు రాజారావుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి పరిధిలో ఘనంగా సీతారాముల కళ్యాణం



సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి



వేడుకల్లో పాల్గొన్న నందికంటి శ్రీధర్ తదితరులు



విగ్రహాలతో మండపం వద్దకు వెళుతున్న సంఘం సభ్యులు

**నేరేడ్‌మెట్, మార్చి 30 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని నేరేడ్‌మెట్, వినాయక్‌నగర్ డివిజన్ల పరిధిలోని ఆలయాల్లో సీతారాముల కళ్యాణం అయా సంక్షేమ సంఘాల అధ్వర్యంలో నిర్వహించారు. నేరేడ్‌మెట్ వీరాంజనేయ స్వామి అలయంలో ఏర్పాటు చేసిన సీతారాముల కళ్యాణంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటీ సభ్యులు గంగాధర్, వినోద్, క్రిష్టయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వినాయక్‌నగర్ డివిజన్ శ్రీ సాయినగర్‌లో శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీసాయినగర్ సంక్షేమ సంఘం అధ్వర్యంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు మద్దెల వెంకన్నగౌడ్, కార్యదర్శి బుగ్గ ఉపేందర్‌లు మాట్లాడుతూ 25యేళ్ళ నుండి శ్రీరామనవమి వేడుకలతోపాటు అన్నదాన కార్యక్రమం, స్వామివార్ల ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం సభ్యులు ఇస్తారి, గ్యారల రమేష్, రొయ్యల క్రిష్ణ, వెంకటేష్‌చారి, సుభాష్ గుప్తా, మహేష్, సోమేష్, వంగరి శ్రీనివాస్, పూజారి నాగరాజు, కాలనీ వాసులు పాల్గొన్నారు. కాకతీయనగర్ సౌత్ ఈస్ట్ కాలనీ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీసీతారామచంద్ర స్వామి కళ్యాణ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నదికంటి శ్రీధర్ పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సీతారామరావు, ఉపాధ్యక్షులు దశరథ, శ్రీనివాస్, సత్యనారాయణ, దామోదర్, లహరి, పాండు రామచందర్, సానాది శంకర్, తధితరులు పాల్గొన్నారు.



# ఉషశ్రీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**నాచారం, మార్చి 30 ప్రభాతవార్త:** శ్రీసితారాముల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని మల్లాపూర్ గాంధీవిగ్రహం వద్దగల శ్రీ సీతారామ దేవస్థానంలో కళ్యాణ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సంఘసేవకులు చేవూరి ఉషశ్రీ ఆధ్వర్యంలో సుమారు 6వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ సీతా కళ్యాణ వేడుకకు మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.